క్లుప్తంగా

ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట


ఎల్‌వోసీ అందజేస్తున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

వేములవాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఎల్‌వోసీ అందజేశారు.

బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలన


ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీఈవో వినోద్

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక, బోయినపల్లి, నీలోజిపల్లి, విలాసాగర్ తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ నిమజ్జన వేడుకల ఏర్పాట్లను జెడ్పీ సీఈవో ఎస్.వినోద్ గురువారం పరిశీలించారు. బతుకమ్మ తెప్పల వద్ద సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో భీమ జయశీల, పర్యవేక్షకులు రవీందర్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

చీరలు పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న నర్సాగౌడ్

గంభీరావుపేట: బతుకమ్మ పండుగ పురస్కరించుకొని మా అనాథ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకుడు మల్లుగారి నర్సాగౌడ్ గురువారం పారిశుధ్య కార్మికలుకు చీరెలు పంపిణీ చేశారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చర్యలు

ముస్తాబాద్: బతుకమ్మ పండగ, దసరా ఉత్సవాల్లో మహిళలు, యువతులను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గణేశ్ అన్నారు. తెర్లుమద్ది, సేవాలాల్‌తండా గ్రామాల్లో గురువారం నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడారు. బతుకమ్మ ఆడేచోట, నిమజ్జనం చేసే చెరువులు, వాగుల వద్ద పోలీస్ నిఘా ఉంటుందన్నారు. దుర్గామాత నిమజ్జనంలోను యువత సంయమనం పాటించి ప్రశాంతంగా నిమజ్జనం చేయాలన్నారు.

భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి


బండి సంజయ్‌కి వినతిపత్రం అందిస్తున్న శాలివాహన సంఘ సభ్యులు

ఇల్లంతకుంట: జంగారెడ్డిపల్లె గ్రామ శాలివాహన సంఘ సభ్యులు తమ అసంపూర్తి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వినతిపత్రం సమర్పించారు. నాంపల్లి బాలయ్య, రామచంద్రం, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈతచెట్ల తొలగింపుపై ఫిర్యాదు

వేములవాడరూరల్: వేములవాడ మున్సిపల్ పరిధి కోనాయపల్లి పరిధిలోని సర్వే నంబర్ 171, 173లో ఉన్న వ్యవసాయ బావి ఒడ్డున ఉన్న ఈతచెట్లను జేసీబీతో తొలగించారు. దీంతో తాము ఉపాధి కోల్పోయామని చింతలకోటి రాజేశం, చింతలకోటి రామస్వామి గురువారం ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేశారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో గురువారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు అందిన సమాచారం మేరకు వసతి గదుల సమాచారం ఇలా.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	03	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	20	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	03	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	08	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	28	560
నందీశ్వర సూట్స్	03	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	29	448
పార్వతీపురం స్పెషల్	28	672
పార్వతీపురం సాధారణ	27	336

- వేములవాడ


గంభీరావుపేట: సంప్రదాయరీతిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


చందుర్తి: చందుర్తిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఎల్లారెడ్డిపేట: బొప్పాపూర్‌లో..


బతుకమ్మ నిమజ్జనంలో ఆది, తదితరులు


వేములవాడ రూరల్: లింగంపల్లిలో వర్షంతో నిలిచిన బతుకమ్మ సంబరాలు


వేములవాడ అర్బన్: గొల్లపల్లెలో వర్షంతో బతుకమ్మలకు ఆటంకం


కోనరావుపేట: వేంకటేశ్వరస్వామి ప్రతిమతో చేసిన బతుకమ్మతో మహిళలు


గంభీరావుపేట: బతుకమ్మతో గంభీరావుపేట యువతి

చిత్తు చిత్తూల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మా..


ముస్తాబాద్: బతుకమ్మతో చిన్నారి

రాజన్నసిరిసిల్ల జిల్లాలో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు వర్షం ఇబ్బందిగా మారింది. సరిగ్గా వేడుకలు ప్రారంభం అయిన కొద్దిసేపటికే జోరు వర్షం కురిసింది. దీంతో బతుకమ్మలపై గొడుగులు, వెంట తెచ్చుకున్న బట్టలు కప్పారు. వర్షం తగ్గడంతో మళ్లీ మహిళలు ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. అనంతరం పోయిరా బతుకమ్మ పోయి రావమ్మా..మళ్లొచ్చె ఏడాది మళ్ళి రావమ్మా అంటూ ఊరి సమీపంలోని జలవనరుల్లో నిమజ్జనం చేశారు.

– సిరిసిల్ల టౌన్/తంగళ్లపల్లి/గంభీరావుపేట/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/ వేములవాడ/వేములవాడ అర్బన్/వేములవాడ రూరల్/చందుర్తి/రుద్రంగి/తంగళ్లపల్లి


ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలో ఈమ్మవారి అవతారంలో పేర్చిన బతుకమ్మ


ఇల్లంతకుంట: గాలి పెళ్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


వీర్నపల్లి: మండల కేంద్రంలో బతుకమ్మతో ఆంధ్ర కుటుంబం


కోనరావుపేట: మంగళ్లపల్లిలో బతుకమ్మతో..


తంగళ్లపల్లి: గోపాలరావులపల్లిలో బతుకమ్మ ఆడుతున్న చిన్నారి


ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలో సద్దుల బతుకమ్మతో తల్లీకూతురు


రుద్రంగి: బతుకమ్మతో మహిళ


గంభీరావుపేట: బతుకమ్మతో ఏఎంసీ చైర్‌పర్సన్ విజయ


బోయినపల్లి: బతుకమ్మతో బోయినపల్లి ఏఎంసీ చైర్మన్ ఎల్లేశ్‌యాదవ్


కోనరావుపేట: కనగర్తిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బోయినపల్లిలో..


చందుర్తి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

జగన్మాతా.. నమోస్తుతే..


వేములవాడలోని గాంధీనగర్‌లో అంజనీ యూత్ మండపంలో పూజలు


బండపల్లి దుర్గామాత మండపంలో దీపార్చన

వేములవాడ: పట్టణంలోని పంచముఖ హనుమాన్ ఆలయం ఎదుట అంజనీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 8వ రోజు అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు.

సిరిసిల్లటౌన్: స్థానిక మార్కండేయ వీధి, పెద్దూరు, వెంకంపేట, సర్దార్‌నగర్, నెహ్రూనగర్, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించారు. సుహాసినిలు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. పలు మండపాల్లో వార్డుల కౌన్సిలర్లు పాల్గొనగా.. మహాన్నదానం నిర్వహించారు. పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: బండపల్లి శ్రీవేంకటేశ్వర యువసేన ఆధ్వర్యంలో దుర్గామాత మండపంలో గురువారం రాత్రి దీపార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 108 దీపాలతో దీపార్చన చేపట్టగా.. మహిళలు తరలివచ్చి మొక్కులు చెల్లించారు.

బతుకమ్మపై సీఎం ముఖ చిత్రం


బతుకమ్మపై సీఎం ముఖ చిత్రం


బతుకమ్మపై సీఎం చిత్రాన్ని తిలకిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: సద్దుల బతుకమ్మ సందర్భంగా అభిమానంతో ఓ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి ముఖ చిత్రాన్ని బతుకమ్మపై రంగులు అద్ది అభిమానాన్ని చాటుకున్నారు. రాచర్లగొల్లపల్లి గ్రామానికి చెందిన గోగూరి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు గతేడాది బతుకమ్మను పేర్చి చేతి గుర్తు వచ్చేలా తీర్చిదిద్ది అబ్బురపర్చారు. గురువారం సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బతుకమ్మపై సీఎం ముఖ చిత్రాన్ని రంగులతో తయారు చేసి తమ మమకారాన్ని చాటుకున్నారు.

దుర్గాదేవి అలంకరణలో బతుకమ్మ


ఇల్లంతకుంట మండల కేంద్రంలో వ్యాయామ ఉపాధ్యాయుడు సానబాబు దంపతులు పేర్చిన బతుకమ్మ

ఇల్లంతకుంట : ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వ్యాయామ ఉపాధ్యాయుడు సానబాబు దంపతులు దుర్గాదేవి అలంకరణలో పేర్చిన బతుకమ్మ ఇల్లంతకుంటలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . సానబాబు వ్యాయామ ఉపాధ్యాయుడే కాకుండా ప్రముఖ ఆర్టిస్టు కూడా. బతుకమ్మను గునుగు ,బంతి, చామంతి, తంగేడు ,పూలతో పేర్చినట్లు సాన బాబు దంపతులు తెలిపారు. దుర్గాదేవి అలంకరణలో ఉన్న బతుకమ్మను చూసి అందరూ వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబును పలువురు అభినందించారు.

పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ

ముస్తాబాద్: మండలంలోని కొండాపూర్‌లో పంచాయతీ కార్మికులకు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చిగురు వెంకన్న గురువారం దుస్తులు పంపిణీ చేశారు. నారోజు రాజు, అంజిరెడ్డి, ప్రణీత్, శ్రావణ్, మహేందర్‌రెడ్డి, అజయ్, జైపాల్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

బోయినపల్లి: మండలంలోని కోరెం గ్రామానికి చెందిన గడ్డం తిరుపతి రెడ్డి గురువారం తన సొంత ఖర్చులతో బూర్గుపల్లిలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశారు.బతుకమ్మ పండుగకు మహిళలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

గంభీరావుపేటలో..

గంభీరావుపేట: మండలకేంద్రంలో సీడీఎఫ్ నిధులు రూ.85వేలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ ప్రారంభించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయ, వైస్ చైర్మన్ అంజిరెడ్డి, డైరెక్టర్లు కోట లింగం, ఎడబోయిన ప్రభాకర్, రాజారాంరెడ్డి, రాజనర్సు, విఠల్‌నాయక్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, నాయకులు జంగం రాజు, పెద్దవేని మల్లయ్య పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రం సిరిసిల్ల విద్యానగర్‌కు చెందిన తోట రాజే ందర్ చాలా రోజు లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్ముల తి రుపతిరెడ్డి, కాముని నళి నీకాంత్ ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లగా.. ప్ర భుత్వం నుంచి రూ.2.50 లక్షల విలువైన ఎల్‌వోసీ అందించారు.

సిరిసిల్లలో జాతీయ తపాలా దినోత్సవం


సన్మానిస్తున్న వేముల మార్కండేయులు

సిరిసిల్ల: 41 ఏళ్లుగా తపాలాశాఖలో పోస్ట్‌మెన్‌గా పనిచేస్తున్న రెడ్డిమల్ల కొండయ్యను చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు వేముల మార్కండేయులు గురువారం సన్మానించారు. జాతీయ తపాలా దినోత్సవం సందర్భంగా సిరిసిల్లలో కొండయ్యను సన్మానించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి సామల వెంకన్న, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకులు భోగ కనకయ్య, పద్మశాలీ జాతీయ సేవాదళం కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

నక్కవాగులో తాత్కాలిక రోడ్డు


వాగుపై తాత్కాలిక రోడ్డు వేస్తున్న అధికారులు

వేములవాడరూరల్: హన్మాజిపేట గ్రామం వద్ద నక్కవాగు నీటి ప్రవాహంతో ఆ ప్రాంత ప్రజలు ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నారు. హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణంలో ఉండగా.. వాగు నుంచి నీరు పారడంతో నీటి నుంచే రాకపోకలు సాగుతున్నాయి. విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. ఆయన స్పందించి గురువారం సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. వారు తాత్కాలికంగా వెళ్లేందుకు వాగుపై మొరం పనులు ప్రారంభించారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నిక


రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైన శంకర్, బాల్‌రెడ్డి

గంభీరావుపేట: పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులుగా గంభీరావుపేట మండలానికి చెందిన పంతులవారి శంకర్, పొన్నాల బాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో వీరిని ఎన్నుకున్నారు. శంకర్ మండలంలోని మల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, బాల్‌రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోరింటాలలో పనిచేస్తున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

సిరిసిల్ల అర్బన్: పట్టణ పరిధిలోని పెద్దూరులో సీఎం సహాయనిధి చెక్కులను కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. మాజీ ఉప సర్పంచ్ ఆదిపెల్లి నారాయణ, శివరాత్రి కనుకయ్య, అంజయ్య, మల్లేషం, రాములు పాల్గొన్నారు.